## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:40 | volume: 1, Issue:40 | శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ నగర చరిత్రలో గడిచిన 71 సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఒకసారి చేయడమే కష్టమవుతున్న ఈ కాలంలో ఎన్ని ఉపద్రవాలొచ్చినా తట్టుకుని నిలబడి నిర్వహిస్తున్న ఖైరతాబాద్ గణపతికి పోటీ లేదన్నారు. హైదరాబాద్‌లో 1 లక్షా 40 వేల విగ్రహాలను ప్రతిష్టించుకుని ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా నగరంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖలు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ట్రంప్ సంచలన వ్యాఖ్యలు...



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అక్కసుగా భారత్ మీద సుంకాలతో విరుచుకుపడుతున్న ట్రంప్.. తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇంకా భారత్ మీద పూర్తి స్థాయిలో ఆంక్షలు విధించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికి కేవలం సెకండరీ టారిఫ్‌లను మాత్రమే విధించానని.. ఇంకా 2,3 విడతలను చేపట్టలేదని తెలిపారు. ఇప్పటికే భారత్ మీద 50 శాంత సుంకాలతో మోత మోగిస్తున్న ట్రంప్.. త్వరలోనే సేవల విభాగంపై టారిఫ్‌లు విధించేందుకు రెడీ అవుతున్నారు. వాణిజ్యపరంగా ఇండియా మీద మరింత ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అనుకూలంగా ఉన్న అన్ని మార్గాలను వినియోగించుకుంటున్నారు. ఇప్పటికే భారత్ ఎగుమతుల మీద భారీగా సుంకాలు విధించిన ట్రంప్.. ఇప్పుడు ఇండియన్ ఐటీ సేవలు, విదేశీ రిమోట్ వర్కర్ల మీద కూడా సుంకాలు విధించనున్నారు. తాజాగా అమెరికా ట్రేడ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ సలహాదారు పీటర్ నవారూ మాట్లాడుతూ.. అన్ని ఔట్‌సోర్సింగ్ సర్వీసుల మీద కూడా టారిఫ్ విధించాలి అని అభిప్రాయపడటం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. భారత్ మీద సుంకాల మోత మోగిస్తున్న ట్రంప్.. తిరిగి ఇండియా మీదే విమర్శలు చేయడం గమనార్హం. ఇండియా టారిఫ్‌లతో అమెరికాను చంపేస్తుంది అన్నారు. అలానే చైనా, బ్రెజిల్‌లు కూడా సుంకాలతో అమెరికాను చంపేస్తున్నాయని ఆరోపించారు. ఇండియా అత్యధిక సుంకాలు విధించే దేశం. అలాంటిది ఇప్పుడు తన విధానాలకు భయపడి.. సుంకాలను పూర్తి రద్దు చేస్తామంటూ ముందుకు వచ్చింది. ఒక వేళ అమెరికా టారిఫ్‌లను విధించకపోతే భారత్ ఎప్పటికి ఇలాంటి నిర్ణయం తీసుకునేది కాదని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. భారత్.. అమెరికా మీద అత్యధిక సుంకాలను విధించింది. దీనివల్ల అమెరికా.. ఇండియాతో ఎక్కువగా వ్యాపారం చేయలేకపోయింది. కానీ భారత్ మాత్రం అమెరికాతో బాగానే వ్యాపారం చేసింది. అయినా మనం ఇండియా మీద సుంకాలు విధించలేదు. దీంతో భారత్ నుంచి ఉత్పత్తులు వరదలా వచ్చిపడ్డాయి అని చెప్పుకొచ్చారు.

## మణిపూర్‌లో నేషనల్ హైవే-2 ప్రారంభం..



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ పర్యటన వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రంలోని నేషనల్ హైవే-2ని తిరిగి ఓపెన్ చేయడానికి కుకీ-జో గ్రూపులు అంగీకరించాయి. గత కొన్ని రోజులుగా ఢిల్లీలో మణిపూర్ ప్రభుత్వం, కుకీ నేషనల్ ఆర్గనైజేషన్, హోం మంత్రిత్వ శాఖ మధ్య వరుస సమావేశాలు జరిగాయి. ఈ క్రమంలోనే రహదారిని తెరిచేందుకు ఒప్పందం జరిగినట్టు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. త్రైపాక్షిక సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ అగ్రిమెంట్ పై కుకీ జో కౌన్సిల్ సంతకం చేయగా ఇది ఏడాది పాటు అమలులో ఉంటుంది. ఈ జాతీయ రహదారిపై భద్రతా దళాలతో సహకరించి శాంతిని కాపాడటాకినికి కృషి చేస్తామని కుకీ కౌన్సి తెలిపింది. కాగా, నేషనల్ హైవే 2 ఈశాన్య ప్రాంతానికి ఎంతో కీలకంగా ఉంది. ఈ హైవే మణిపూర్, నాగాలాండ్, మిజోరాం మధ్య దేశంలోని మిగిలిన ప్రాంతాలను అనుసంధానిస్తుంది. మణిపూర్‌లోని ఆహార పదార్థాలు, మందులు, ఇంధనం, నిత్యావసరాలు ఈ హైవే ద్వారానే సరఫరా అవుతాయి. అయితే 2023లో కుకీ, మెయితీ తెగల మధ్య అల్లర్ల అనంతరం దీనిని క్లోజ్ చేశారు. ప్రస్తుతం దీనిని ఓపెన్ చేయడంతో మణిపూర్ ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.

## హైదరాబాద్‌లో రేపు లారీలకు నో ఎంట్రీ




వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7న ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్ నగరంలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరగనుంది. ఈ సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రతీ ఒక్కరు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వస్తుంది. సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యారడైజ్, ప్యాట్నీ, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్‌బండ్ వద్దకు వస్తాయి. మెహిదీపట్నం, టోలిచౌకీ నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయి. ఆసిఫ్‌నగర్, టపాఛబుత్ర నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్‌లోకి మాత్రమే అనుమతి ఉంటుంది. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తారు. చాంద్రాయణగుట్ట, సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చంచల్‌గూడ, మూసారాంబాగ్ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయి. మదీనా, అలియాబాద్, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశ్శిఫా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, శివాజీ బ్రిడ్జ్, వైఎంసీఏ ప్రాంతాల్లో ఆంక్షలు అమలులో ఉంటాయి. అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, బుద్ధభవన్ జంక్షన్లలో వాహనాలను అనుమతించరు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం కట్టమైసమ్మ దేవాలయం, ఎన్టీఆర్ స్టేడియం, పబ్లిక్ గార్డెన్స్, ఆదర్శనగర్, బుద్ధభవన్ వెనుక, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ ప్రదేశాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిమజ్జనం పూర్తైన తర్వాత లారీలు హైదరాబాద్? నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే అనుమతిస్తారు. ఈ నెల 6న ఉదయం 8 నుంచి ఈ నెల 7 రాత్రి 11 వరకు సిటీలోకి లారీల ప్రవేశం ఉండదు. రద్దీ టైంలో మెహిదీపట్నం, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, నారాయణగూడ వరకు మాత్రమే ఆర్టీసీ బస్సులకు అనుమతి ఉంది. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మాత్రమే దారి మళ్లిస్తారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుంది

- గురుపూజోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున హైదరాబాద్‌లోని శిల్పకళా వేది...
- ఎంతో సమయం వెచ్చించి అందరితోనూ ఉల్లాసంగా గడిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



తొలుత తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ విద్యార్థినుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రాంగణంలోకి వచ్చీ రాగానే విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి స్టాల్స్‌ను సందర్శించడమే కాకుండా ఆయా రంగాల్లో వారు ప్రదర్శించిన నైపుణ్యాల గురించి ఒక్కొక్కరిని అడిగి మరీ తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల నుంచి వర్సిటీ అధ్యాపకుల వరకు అన్ని స్థాయిల్లో స్టాళ్లలో ప్రదర్శకు ఉంచిన వస్తువుల వివరాలను అడిగారు. ముఖ్యమంత్రి కార్యక్రమ ప్రాంగణానికి వచ్చిన సందర్భంగా ఎన్‌సీసీ, ఎన్ఎస్సెస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, స్కూల్ బ్యాండ్ పిల్లలతో కరచాలనం చేస్తూ కలివిడిగా తిరిగారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని విశ్వసించే ముఖ్యమంత్రి వారితో ఎక్కువ సమయం వెచ్చించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, టెక్నికల్, ఉన్నత విద్యా శాఖల ఆధ్వర్యంలో పాఠశాలల నుంచి వర్సిటీల స్థాయి వరకు సంప్రదాయ వస్తువులు, సేంద్రీయ సేద్యం నుంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు అన్ని రంగాల్లో వారి వారి పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ప్రదర్శనగా ఉంచారు. ఒక్కొక్కరిగా అందరి వద్దకు వెళ్లిన ముఖ్యమంత్రి వారు చెప్పే అనేక విషయాలను ఆసక్తిగా విన్నారు. ఆ తర్వాత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ఫోటో దిగారు.


## బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు...



అమరావతి : బీఆర్ఎస్ పార్టీకి అధినేత కేసీఆరే సుప్రీం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఇవాళ(శుక్రవారం) నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కేసీఆర్ నేర్పించారని నొక్కిచెప్పారు.మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి సర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చని తెలిపారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు.

## సెప్టెంబర్ 6 అర్ధరాత్రి 2గంటల వరకు మెట్రో రైళ్లు



హైదరాబాద్ మహానగర వాసులకు శుభవార్త.. గణేశ్ నిమజ్జనాలను కనులారా వీక్షించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ప్రజలకు అసౌకర్య కలగకుండా రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 6వ తేదీన మొదటి రైలు ఉదయం 6గంటలకు మొదలుకుని అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తాయని మెట్రో రైల్ అధికారులు తెలిపారు. అన్ని స్టేషన్ల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ తెల్లవారు జామున 1 గంటకు చివరి రైల్ బయల్దేరి 2 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా బడా గణపతి ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర నేపథ్యంలో ఖైరతాబాద్, లక్డీకాపూల్ మెట్రో స్టేషన్లలో అదనపు సిబ్బందితోపాటు పోలీసులు, ప్రైవేటు సెక్యూరిటీతో పర్యవేక్షిస్తున్నామని హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు తెలిపారు. రద్దీకి అనుగుణంగా ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఖైరతాబాద్?కు వచ్చే మెట్రో ప్రయాణికులు స్వీయ క్రమశిక్షణ పాటించి మెట్రో భద్రతా సిబ్బందికి సహకరించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సేవలను భాగ్యనగర వాసులు వినియోగించుకోవాలని కోరారు.

# గురుకుల ప్రిన్సిపాల్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**జహీరాబాద్, సెప్టెంబరు 5 (మన వార్త):** జహీరాబాద్ మండల పరిధి హొతి కె టీజీ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎ సురేఖ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లో పట్టా భద్రుల ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థు లను జ్ఞాన వంతులుగా తీర్చి దిద్దడంలో ఒక గురువు కృషి వెల కట్ట లేనిదని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించి నందుకు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం



**గజ్వేల్ సెప్టెంబర్ 05 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగాములో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, భక్తిశ్రద్ధలతో ఊ ేం గ ం ్ ) ా సాంప్రదాయబద్ధంగా గణపతి నిమర్జనం కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో మురళి,నవీన్, చింటు,రంజిత్,మనోహర్,బాబు, శ్రీనివాస్అరవింద్,రమేష్,నరేష్,ప్రవీణ్,అనిల్,కౌశిక్,ఈశ్వర్, రాజు అబి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 05 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఐ ఓ సి కార్యాలయం పక్కన హౌసింగ్ బోర్డు కాలనీలో శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు శుక్రవారం గణపతి వి దర్శించుకున్న ఆర్యవైశ్య నాయకుడు అల్లాడి శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని యువత ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సన్మార్గంలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మదాడి వినయ్ రెడ్డి, శ్రేయాస్, ఆదర్శ్,అక్షయ్, హర్ష వర్ధన్, సంకీర్తన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో అన్నదానం



**గజ్వేల్ సెప్టెంబర్ 05 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ భరత్ నగర్ లోని గోదాం దగ్గర సిరి యుూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు జగ్గయ్యగారి శేఖర్, తోడుపునూరి బాలేష్, తోడుపునూరి బాలకిషన్, చంద్ర శేఖర్, అయిత సత్యం,మల్లేశం, కొమురవెల్లి సంపత్, శివ, క్రాంతి తదితరుల సమక్షంలో వినాయకుడికి నైవేద్యం అరిటాకులో సమర్పించిన కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి వారి మిత్ర బృందం మరియు అల్ –మదత్ అధ్యక్షులు అజర్ సౌజన్యంతో భక్తులకు అరిటాకులో అన్నప్రాసాధ వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## కొత్త చెరువులో గణేష్ నిమజ్జనం పరిశీ లిస్తున్న శాంతి శ్రీ నివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 5 మన వార్త :** అల్వాల్ సర్కిల్లో కొత్త చెరువులో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్కిషోర్,డోలి రమేష్, అధికారులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిమజ్జనం కార్యక్రమం సాఫీగా,ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేలా అధికారులతో కలిసి ఏర్పాట్లు సమీక్షించారు. భద్రతా చర్యలు,ట్రాఫిక్ సౌకర్యాలు,నీటి మట్టం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

# గంగమ్మ ఒడికి బయలుదేరిన గణపయ్యలు



**–భువనగిరిలో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర..**

**–లక్షలలో గణపయ్య లడ్డు వేలం పాటలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుమారు 1500 ల గణపయ్య విగ్రహాలు శుక్రవారం రోజు గంగమ్మ ఒడికి బయలుదేరడం జరిగింది. వినాయక చవితి నుండి నేటి వరకు తొమ్మిది రోజులపాటు పూజల అందుకున్న గణపయ్య లడ్డును దక్కించుకోవడానికి భక్తులు లక్షల్లో వేలం పాటలు పాడారు. గత నెల 27న చవితి పండుగను పురస్కరించుకొని నేటి వరకు 9 రోజుల పాటు హెూమాలు , యజ్ఞాలు , మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు , ఆధ్యాత్మికతో కూడిన భక్తి పాటలు భజనలతో , దేవతామూర్తుల వేషధారణలతో , కేరళ బ్యాండ్ బృందంతో ఘనంగా పూజలందుకున్న గణపయ్యలు నేడు భువనగిరి పెద్ద చెరువు అయినా గంగమ్మ తల్లి ఒడిలోకి వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఈ గణేష్ శోభాయాత్రలో చిన్నలు పెద్దలు , మహిళలు అనే తారతమ్యం లేకుండా భక్తితో కూడిన శోభాయాత్రలను నిర్వహిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు శోభాయాత్ర సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన కుడళ్ళు వద్ద గణపయ్య శోభాయాత్ర జరుగు ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను ప్రత్యేక నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు. ట్రాఫిక్ నియంత్రించడంలో పోలీసులు నిమగ్నమై ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేస్తూ వస్తున్నారు. గంగమ్మ ఒడికి బయలెల్లిన గణపయ్యలను చూడడానికి భక్తులు వేల సంఖ్య లలో హాజరై గణపయ్యలను దర్శించుకుంటూ వెళ్లి రావయ్యా గణపయ్య..బాయ్ బాయ్ గణపయ్య అంటూ గణపయ్యకు వీడ్కోలు పలికి మల్లెడు మరల తిరిగి రావయ్యా అంటూ వేడుకున్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏర్పుల దయాకర్




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 5 మన వార్త** :తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ జన్మదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలంగాణ రాష్ట్ర సాధనలోని పోరాటం, ప్రజల పక్షాన నడిపిన ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, యువజన విభాగం అధ్యక్షులు రాజు ముదిరాజ్,రవికుమార్, సతీష్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్పీఎస్, ఎంఆర్పీఎస్ నాయకుల పిలుపు




**–8వ తేదీన కలెక్టరేట్ ముట్టడి.**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 5 మన వార్త :** వృద్ధులు వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలని విహెచ్పీఎస్, ఎంఆర్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద వికలాంగులు, పెన్షన్ దారులతో కలిసి సమావేశం నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఒంటరి మహిళలకు, వృద్ధులకు 2 వేల రూపాయల నుండి 4 వేల వరకు, వికలాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా మాట నిలబెట్టుకోలేదు. ఇది మోసం తప్ప మరేమీ కాదు. వెంటనే హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ల ముట్టడి చేపడుతున్నాం అని తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి, వృద్ధులు,వికలాంగులు, ఒంటరి మహిళల కోసం పెద్ద అన్నయ్యలా పోరాడుతున్నారని, ఆయన పిలుపు మేరకు అందరూ కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న చేయూత పెన్షన్ దారులు,వికలాంగులు పెద్ద ఎత్తున 8వ తేదీ సోమవారం ఉదయం కలెక్టరేట్లకు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులుమనోహర్, శ్రీనివాస్,ఆర్.జ్యోతి, శాంతి,లలిత,రజిత, మల్లేష్,గోపమ్మ,మేరీ, నాగేష్,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపాలి

**–కలెక్టరేట్ లో ఉపాధ్యాయుల దినోత్సవం మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు...**

**–విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమం..**

**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి** విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం , దిగంవత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగాభువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల , విద్యారంగా నికి సంక్షేమానికి పెద్ద పీట వేసి అనేక కార్యక్రమాలు చేపడు తున్నదన్నారు. సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయుల దని ఆయన కొనియాడారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత గురువులపై ఉందని , అలాంటి గురువులు సమాజంలో గొప్పవారని అన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి , జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టాలని అన్నారు. టీచర్లు చాలా అద్భుతంగా పాఠాలు విద్యార్థులకు బోధిస్తున్నారని అన్నారు. పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 7వ స్థానం సాధించడంలో ఉపాధ్యాయులు , ప్రధానోపాధ్యాయుల కృషిని అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం మొదటి మూడు స్థానాల లోపు ఉండేలా ప్రయత్నం చేయాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయుల దని ఆయన కొనియాడారు. ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందుతున్న వారి బాధ్యత మరింత పెరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో , అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం 50 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలు , మెమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీ జె ఏ సీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , విద్యా శాఖ ఏ.డి.ఎన్ ప్రశాంత్ రెడ్డి , సెక్టోరియల్ అధికారులు , మండల విద్యాధికారులు , ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## కొత్త చెరువులో గణేష్ నిమజ్జనం పరిశీలిస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 5 మన వార్త :** అల్వాల్ సర్కిల్లో కొత్త చెరువులో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్కిషోర్,డోలి రమేష్, అధికారులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిమజ్జనం కార్యక్రమం సాఫీగా,ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేలా అధికారులతో కలిసి ఏర్పాట్లు సమీక్షించారు. భద్రతా చర్యలు,ట్రాఫిక్ సౌకర్యాలు,నీటి మట్టం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికికి పాలభిషేకం



**గంభీరావుపేట. సెప్టెంబర్ 5 మనవార్త ప్రతినిధి.** మంచి ఆలోచనతో జీఎస్టీలో సంస్కరణలకు ఎప్పటినుండో ప్రారంభమై మార్గం మరింత సుగుమం తరం చేసినందుకు గాను గంభీరావుపేట మండల పట్టణ కేంద్రంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపిన భాజపా మండల అధ్యక్షులు కోడె రమేశ్ .భారతీయ జనతా పార్టీనరేంద్ర మోదీ ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తూ ప్రతిపాదించిన సంస్కరణలు జీఎస్టీ కౌన్సిల్ ఏకాభిప్రాయానికి రావడం గర్వకారణమని, సామాన్య ప్రజలకు మరింత మెరుగైన జీవన సౌకర్యాలను కల్పించడంతోపాటు రైతులు, ఎంఎస్ఎంఈలు, మధ్యతరగతి, మహిళలు మరియు యువతకు లాభం కలిగించేలా అన్ని వర్గాల ప్రజలకు ఈ సంస్కరణలు దోహదపడతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ దేవేందర్ గౌడ్ డాక్టర్ సత్యనారాయణ శ్రీనివాస్ మండల నాయకులు మోహన్ నర్సింలు నాగరాజ్ గౌడ్ స్వామి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ రమేష్ నర్సింలు శ్రీనివాస్ చారి పుల్య నాయక్ దేవేందర్ నాయక్ రవీందర్ నాయక్ తిరుపతి నరేష్ రాకేష్ నవీన్ రాజు ఎల్లం స్వామి శ్రీధర్ గౌడ్ మహేష్ యాదవ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహ స్వామి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమర్జనం



**మొయినాబాద్ సెప్టెంబర్ 05:(మన వార్త ప్రతినిధి )** మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమర్జనం ఆడపడుచుల ఆటపాటలతో చిన్నారుల సందడితో అంగరంగ వైభవంగా జరిపారు. వేలంపాటలో లడ్డు ప్రసాదని గుర్రాల భాస్కర్ దక్కించుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ నిమర్జనం లో పాల్గొన్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ప్రతిఒక్కరిపై ఆ గణనాథుడి దీవెనలు ఉండాలని అన్నారు. ఈ నిమర్జనం కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రాల భాస్కర్, గుర్రాల మహేందర్, గుర్రాల శ్రీనివాస్, బ్యాగారి వెంకటేష్, గుర్రాల రాజేందర్, గుర్రాల కిషోర్, గుర్రాల రాజు, గుర్రాల శ్రీకాంత్, బ్యాగారి నర్సింగ్ రావు, గుర్రాల యాదయ్య, గుర్రాల రాములు, నరసింహ, చిన్నమల్లేష్,, రమేష్, బండి రవి, పాణగారి ప్రశాంత్, గుర్రాల నగేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన వితరణ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్




**హనుమకొండ భీమారం సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం లో శ్రీ లంబోధర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్,యూత్ అధ్యక్షులు గుంజె సాయికుమార్,సంగాల సరోజన,రాయకంటి సురేష్,నాతి సమ్మయ్య,బూర రామకృష్ణ,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పావుశెట్టి శ్రీధర్, కొంకపాక రఘు,చింతల కోటేశ్వర్,ఉప్పు రమేష్, మెరుగుత్తి రఘు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం

**–జిల్లా నలుమూలల నుంచి భద్రాచలం తరలి రానున్న వేలాది విగ్రహాలు...**

**–కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో భారీ స్వాగత వేదిక ఏర్పాటు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 మన వార్త ప్రతినిది** నెల 27 వ తేదీన ప్రారంభం అయిన వినాయక చవితి ఉత్సవాలు నేడు నిమజ్జన కార్యక్రమంతో ముగియనున్నాయి. జిల్లా నలుమూలల నుంచి మాత్రమే కాకుండా ఖమ్మం, నల్గొండ తదితర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు భద్రాచలం గోదావరి నది తీరానికి తరలి రానున్నాయి. ఇందుకోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ క్రేన్లు, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచారు. శనివారం అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగనుంది. జిల్లా కలెక్టర్ జీతేష్ పటేల్ నేతృత్వంలో అధికార యంత్రాంగం ఇందుకు సంబందించిన ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్ వద్ద భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. గత 40 ఏళ్లుగా ఈ అనవాయితీ కొనసాగుతుంది. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మన్ మీడియకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4.00 గంటలకు ప్రకాశం స్టేడియంలో గణపతికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి శోభా యాత్రగా బస్ స్టాండ్ నుంచి సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద స్వాగతం అందుకుని నిమజ్జనం నిమిత్తం భద్రాచలం బయలుదేరుతాడని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అయన పిలుపునిచ్చారు.

## సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు



**–రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్..**

**హనుమకొండ సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి ):**సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం,ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు,అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,డీఈఓ వాసంతి శాలువాలు,ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్,పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుమ్మడి మహేష్‌కు జూలూరుపాడు మండల అధ్యక్ష పదవి



**–యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కురిమెల్ల శంకర్ పిలుపు..**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 5: మన వార్త ప్రతినిధి** తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల అధ్యక్షులుగా గుమ్మడి మహేష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన మండల అధ్యక్షుడు గుమ్మడి మహేష్ యూనియన్ అభివృద్ధికి చేయూతనివ్వాలని, సంఘ కార్యకలాపాలలో నిమగ్నమై జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల ఐక్యతతోనే సంఘ బలోపేతం సాధ్యమవుతుందని, అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి కాలనీలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తా



**–అందరి సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తాం..**

**కాజీపేట సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి):** శంకుస్థాపన చేసిన నిర్ణీత కాలవ్యవధిలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు ఈ మేరకు శుక్రవారం రోజున వారు కాజీపేట లోని అంబేద్కర్ కాలనీలో సుమారు 90 లక్షలతో 61వ 62వ 63వ డివిజన్లకు సంబంధించిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన 21 నెలల కాలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వర్షాకాలంలో చాలా ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం నుంచి కాపాడుకోగలిగామని అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి మరియు ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు సహకారం అందిస్తున్న ప్రజలకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ప్రధాన కాలనీలను అత్యవసర రోడ్లను నిర్మాణం చేపట్టుకొని గత పాలకుల ప్రభుత్వాల చేతుల్లో అభివృద్ధికి నోచుకుని చాలా కాలనీలను కూడా అభివృద్ధి చేసుకున్నమని తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త (ప్రతినిధి):** అబాది జమ్మికుంట మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు జామా మసీదులో అత్యంత భక్తి శ్రద్ధలతొఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ మతిన్ మహమ్మద్ ప్రవక్త గురించి పలు విషయాలు తెలియజేశారు. అందరి సౌభాగ్యం, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మతీన్, అన్వర్, అమ్జాద్, అఫ్జల్, ఖాజా ఖాన్, అబ్దుల్ హబీబ్, గౌస్ పాషా, ఖాజా భాయ్, ఇస్మాయిల్, అబ్దుల్లా, కబీర్, తాజుద్దీన్, అల్మాస్, రిజ్వాన్, సిరాజ్, మదర్సా పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లో తయారైన నాయకులే దేశ పార్లమెంటులో కూర్చుంటారు



**–కార్పొరేటర్ శివకుమార్..**

**హసన్ పర్తి. సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హసన్పర్తి మండల పరిషత్ సమావేశ హాలులో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి హసన్పర్తి మండలంలోని 20 మంది ఎంపికైన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన రవి,ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవనీయమైనది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సేవ చేయడం ఒక అదృష్టం. మీరు ఈ వృత్తిలో అంకితభావంతో మరింత కృషి చేయాలి అని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ,ఉపాధ్యాయులు జాతి నిర్మాణంలో పునరంకితమవ్వాలి. ఉత్తమ పౌరులు తరగతి గదుల నుంచే తయారవుతారు. తరగతి గదుల్లో తయారైన నాయకులే దేశ పార్లమెంటులో కూర్చుంటారు అని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు,సిఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్,కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఆలపించిన ప్రార్థనా గీతం,ఉపాధ్యాయులపై ప్రదర్శించిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు. సెప్టెంబర్05 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు గత వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామానికి వెళ్లిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి):** గణేష్ నిమజ్జనం మరి శోభాయాత్రకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లనం, నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితిగతులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమర్జనం మరియు శోభాయాత్ర కై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని సిపి పేర్కొన్నారు.

## అజ్జకోల్లులో పర్యటించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర, సెప్టెంబర్05(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో విస్తృతంగా పర్యటించి, బజార్ పద్మ, గొల్ల పార్వతమ్మ, జయమ్మ, రేణుక, గోవిందమ్మ గార్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జియంఆర్.. మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అజ్జకొల్లు గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే 40 ఇండ్లు మంజూరు చేసామని బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన ఎనిమిది మంది అకౌంట్లో 1 లక్ష రూపాయల డబ్బులు జమ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసిన, చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అందులో భాగంగా ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే సిలిండర్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని మిగతా హామీలు త్వరలో నెరవేరుస్తామని పేర్కొన్నారు. తదనంతరం గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించి, భగవంతుని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల వినతి -గణనాథునికి వినతిపత్రం



**-ఇల్లంతకుంటలో బీఆర్ఎస్ నాయకులు వినాయకుడికి వినతిపత్రం అందజేత..**
**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 05 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ర్యాగటి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం గణనాథుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల తరఫున వినతిపత్రం గణనాథుడికి అందజేశారు. నెల రోజులుగా రైతులు యూరియా కోసం నిద్రహారాలు మాని, పండుగ రోజుల్లో కూడా క్యూలైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై కనీసం స్పందించని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై తీవ్ర విమర్శలు చేశారు. ఎమ్మెల్యే కనువిప్పు పొందేలా చేసి రైతులకు యూరియా అందజేయాలని గణనాథుని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు సాదుల్, మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ-అనిల్, మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్, అనంతారం గ్రామశాఖ అధ్యక్షుడు మల్యాల రాజశేఖర్, దయ్యాల మహేష్, ఎండి. సమీర్, గొర్రె విక్కీ, గుర్రం తిరుపతి రెడ్డి, పండగ వేణు, నందు, పండగ అర్జున్, లింగంపల్లి బాబు, చింటూ, దాసరి కిరణ్, నవీన్, సన్నీ, అఖిల్, ఇమ్రాన్, బైరి మహేష్, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

### రికార్డు సృష్టించిన వేప చెట్టు వినాయకునిలడ్డునాలుగులక్షలకుదక్కించుకున్న

## కుప్పుల జైవర్ధన్ రెడ్డి ఆస్ట్రేలియా ఎన్నారై



**కల్వకుర్తిసెప్టెంబర్05. మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోఎంతో ప్రసిద్ధిగాంచిన వేప చెట్టు వినాయకుడు లడ్డు రికార్డు స్థాయిలో నాలుగు లక్షలకు సవాలు పాడిన యువ డైనమిక్ ఎన్నారై కుప్పుల జైవర్ధన్ రెడ్డి. వేప చెట్టు వినాయకుడు అంటేనే ఒక ప్రత్యేకత ఉంటుంది. నవరాత్రులు నిత్య పూజలు అందుకున్న వినాయకుడు నిమర్జనం రోజు సాంస్కృతిక కార్యక్రమాలతో. బతుకమ్మలతో మారుమోగుతుంది. ఈసారి వేలం పాటలో కుప్పుల జైవర్ధన్ రెడ్డి ఎన్నారై వేప చెట్టు వినాయకుని లడ్డు వేలం పాటలో పాల్గొనడమే కాక ఏకంగా నాలుగు లక్షల పాడి లడ్డునుసొంతంచేసుకున్నారు. ఇది కల్వకుర్తి పట్టణ చరిత్రలోనే రికార్డు అని వినాయక నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. కొప్పుల జైవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని కృప వల్ల కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఉండాలని 50సంవత్సరాలుగా కల్వకుర్తి పట్టణంలోని వేప చెట్టు దగ్గర వినాయకుని పెట్టడం జరుగుతుందని వేలం పాటలో లడ్డును 4 లక్షలకు తను తీసుకోవడం జరిగిందని వేప చెట్టు వినాయక భక్త మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జీఎస్టీ సవరణపై బీజేపీ సంబరాలు...



**-ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల బీజేపీ నాయకులు..**
**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 05 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రజలకు వివరించారు. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లు అమలులోకి రానున్నాయని తెలిపారు. ఇకపై జీఎస్టీ లో 5 శాతం, 18 శాతం రెండు స్లాబ్లు మాత్రమే అమలులో ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 12 శాతం స్లాబ్ తొలగించబడిందని, ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతించారని వివరించారు. జీఎస్టీ సవరణలు ముఖ్యంగా రైతులు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినవని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం, వైద్య రంగానికి అనేక మినహాయింపులు ఇవ్వడం దేశ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి వారు వాడే అనేక వస్తువులు 5 శాతం స్లాబ్‌లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని రకాల వ్యక్తిగత లైఫ్, హెల్త్, టర్మ్ బీమా పాలసీలపై జీఎస్టీని రద్దు చేసి జీరో టాక్స్‌గా పేర్కొన్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే 33 రకాల ప్రాణదాయక ఔషధాలపై కూడా జీఎస్టీని జీరో శాతంగా తగ్గించారని వివరించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు మేలు చేస్తాయని, ఇవి ప్రధాని నరేంద్ర మోడీ నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలుగా నిలుస్తాయని భూమల్ల అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలనూరు ముత్తక్క, నాయకులు అమ్ముల అశోక్, పినికాసి అనిల్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, కాంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ కొమురయ్య భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక క్షేత్రాల్లో కొమురయ్యకు ఘన నివాళులు..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 (మన వార్తా ప్రతినిధి )** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య వర్ధంతి సందర్భంగా నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్ని బావుల డిపార్ట్‌మెంట్లలో యూనియన్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు ఘన నివాళులర్పించారు. రుద్రంపూర్‌లో కొత్తగా నిర్మించిన ఏఐటీయూసీ కార్యాలయం యూనియన్ కొమురయ్య భవన్ ను కొత్తగూడెం శాసనసభ్యుడు, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ కార్మిక వర్గ ఉద్యమాల్లో అనాడు కొమురయ్య తో కలిసి పాల్గొన్న విషయాన్ని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనలో తిరుగులేని నాయకుడు కొమురయ్య గారని తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, శేషగిరి రావు, సందెబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వర రావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, జీకేఓసీ ఇన్‌ఛార్జి పిట్ కార్యదర్శి ఎం. ఆర్. కే. ప్రసాద్, ఆర్‌సీహెచ్‌పీ సహాయ పిట్ కార్యదర్శి సురేందర్ తదితర కార్మిక సంఘం నాయకులు, సత్తుపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమయ్య, నాయకులు బ్రాంచ్ సహాయ నాయకులు సూర్యప్రకాశ్, జాయింట్ కార్యదర్శి భరణి, జె వి ఆర్ ఒక పిట్ కార్యదర్శి నరసిం కృష్ణారావు ఓసీ పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, కార్మికులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంట మండల ప్రజలకు మీలాద్ ఉన్ నబీ, గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు



**-నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్ సందేశం..**
**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 05 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్ మండల ప్రజలకు మీలాద్ ఉన్ నబీ మరియు గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకునే మీలాద్ ఉన్ నబీ పర్వదినం ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. అలాగే గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో భజనలు, ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనమంతా ఒక్కటే. ఏ పండగ వచ్చినా అందరం కలిసి మెలసి జరుపుకోవడం మన సంస్కృతి. ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ ఓనమ్, గణేష్ నవరాత్రులు, మీలాద్ ఉన్ నబీ పండుగలకు అనేక మంది శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. అని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనాలు జరగనున్న నేపథ్యంలో నిర్వాహకులు, గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు జాగ్రత్తగా పాల్గొని పండుగను విజయవంతంగా జరపాలని ఆయన కోరారు. చివరిగా మండల ప్రజలందరికీ మరోసారి మీలాద్ ఉన్ నబీ, గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగుల పాఠశాలకు బియ్యం వితరణ




**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):** పి ఎస్ కే అధ్వర్యంలో మానసిక దివ్యంగుక ఆశ్రమానికి బియ్యం వితరణ చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మొత్కులగూడెం కు చెందిన పొనగంటి సాత్విక్ పేదలకు సేవచేయాలనే సంకల్పంతో తన తండ్రి అయిన సొసైటీ చైర్మన్ సంపత్ పుట్టిన రోజు సందర్బంగా గత సంవత్సరం పి ఎస్ కే ఫొండేశన్ ను ప్రారంభించారు. అప్పటినుండి నిరుపేదలకు పలు రకాలుగా సేవలందిస్తూ ఆసరాగా నిలుస్తున్నారు. అదేవిధంగా వినాయక చవితి గణేష్ నవరాత్రుల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం దివ్యాంగ పిల్లల భోజన నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా పొనగంటి సాత్విక్ కు పేరెంట్స్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

# గంగమ్మ ఒడికి చేరిన పార్వతి పుత్రుడు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 05( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట లో గణేష్ నిమజ్జన ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వార్డులలో గణపతి ప్రతిమలను నెలకొల్పారు. మండపాలను రంగురంగుల లైట్లతో సుందరంగా అలంకరించారు. తొమ్మిది రోజులు విఘ్నేశ్వరుడు ప్రత్యేక అందుకున్నాడు. నవరాత్రులు పూర్తి చేసుకొని, పార్వతి పుత్రుడు గంగమ్మ వోడికి చేరాడు. గంగమ్మ చెంతకు వెళ్లనున్న గణపతికి భక్తి పాటలకు చిరుతలతో నృత్యాలు చేస్తూ శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం స్థానిక నాయిని చెరువులో నిమజ్జనం చేస్తారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిమర్జన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, తహసిల్దార్ వెంకట్ రెడ్డి, సీఐ రామకృష్ణ కొబ్బరికాయ కొట్టి నిమజ్జనం ప్రారంభించారు. విద్యుత్, వైద్య, అగ్నిమాపక, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**–లడ్డూను కైవసం చేసుకున్న అలీం..**

**జమ్మికుంట/హుజూరాబాద్, సెప్టెంబర్ 05( మనవార్త ):** హుజూరాబాద్ లో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, తహసీల్దార్ కనకయ్య ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. దేశంలో సర్వమత సమ్మేళనంగా పిలవబడుతున్న భారతదేశం ఇందుకు నిదర్శనం నవరాత్రుల పూజలందుకున్న గణపతి లడ్డు ను ముస్లిం వ్యక్తి కైవసం చేసుకున్నాడు. నవాబ్ సౌండ్స్ నిర్వాహకుడు అలీ%శీ% అనే వ్యక్తి ఏకంగా 10,116 రూపాయలకు గణపతి లడ్డును దక్కించుకునితన భక్తిని చాటుకున్నాడు. దేశంలో అన్ని పండుగలు ముస్లిం, హిందూ అనే బేధాలు లేకుండా జరుపుకుంటారని తెలియజెపుతుంది.

# ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు




ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# బెంగళూరు, పూణేలో ఆపిల్ కొత్త స్టోర్లను



**–ప్రకటించిన సీఈఓ టిమ్ కుక్..**

ప్రముఖ సెల్ ఫోన్ బ్రాండ్ ఆపిల్... ప్రపంచంలోనే అత్యంత క్రేజ్ ఉన్న కంపెనీ. దీని నుంచి ఏ కొత్త మోడల్ మొబైల్ వచ్చినా.. హాట్ కేకుల్లా అమ్ముడు పోతుంటాయి. ఈ ఆపిల్ ఫోన్ ను కలిగి ఉండటాన్ని చాలామంది ప్రెస్టేజ్ గా తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆపిల్ ఫోన్ల వినియోగం భారత్ లో భారీగా పెరిగిపోయింది. ఈ క్రమంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బదులుగా ఆ కంపెనీ నేరుగా ఇండియాలోని ప్రముఖ పట్టణాల్లో స్టోర్ లను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా మొదట ముంబైలో ఏర్పాటైన యాపిల్ స్టోర్లు (యాపిల్ స్టోర్లు) నెమ్మదిగా దేశం మొత్తం విస్తరిస్తున్నాయి. తాజాగా.. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ భారతదేశంలో బెంగళూరు, పూణే లో రెండు కొత్త ఆపిల్ స్టోర్లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రారంభంతో, ఆపిల్ ఇప్పుడు దేశంలో నాలుగు అధికారిక స్టోర్లను కలిగి ఉంది. మొదటి రెండు ముంబైలోని ఆపిల్ %దీఖజ%, ఢిల్లీలోని ఆపిల్ సాకేత్, తర్వాత బెంగళూరులో కొత్తగా ప్రకటించిన ఆపిల్ హెబ్బాల్, పూణేలోని ఆపిల్ కోరెగావ్ పార్క్ ఉన్నాయి. ఈ ప్రకటన తర్వాత కుక్ మాట్లాడుతూ, “బెంగళూరులోని ఆపిల్ హెబ్బాల్, పూణేలోని ఆపిల్ కోరెగావ్ పార్క్‌లకు హలో చెప్పండి! ఈ రెండు కొత్త స్టోర్లలో భారతదేశం అంతటా కస్టమర్లకు ఆపిల్ యొక్క ఉత్తమమైన మొబైల్స్ అందించడం కొనసాగించడానికి మేము సంతోషిస్తున్నాము” అని ఆపిల్ సీఈఓ చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ వలసలు



**వెంకటాపురం సెప్టెంబర్ 5 మనవార్త**


ములుగు జిల్లా( నూగురు) వెంకటాపురం మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి, పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆదేశాల మేరకు వీరభద్రవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్స్, కార్యకర్తలను కండువాలు కప్పి ఆహ్వానించిన పార్టీ గ్రామ సీనియర్ నాయకులు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు పతనం మొదలైంది, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రైతులకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలయమైందన్నారు. గణపతి బప్పా మోరియా కావలయ్య యూరియా నినాదాలు చేసారు. తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలైన రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు. పింఛన్ 4వేలకు పెంపు, ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు 2,500 రూపాయలు హామీలు ఎటుపోయాయి. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలు తెలుసుకొని బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకుంటున్నారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వీరభద్రావరం గ్రామ సీనియర్ నాయకులు గుమ్మెల్ల పురుషోత్తం., మంచెర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, పొనగంటి కృష్ణారావు, మంచెర్ల నాగరాజు, పోడెం సురేష్, సోలం సుధాకర్, బంద సాంబం, కొక్కురి రాజు, బట్ట పురుషోత్తం, మాటూరి వెంకటేష్, పొనగంటి ప్రసాద్, బట్ట శ్రీనివాస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో కీ భారీగా చేరినవారికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ హెూంపతి వారి కుటుంబం, బట్ట నారాయణ కుటుంబం, బట్ట శేఖర్, గగ్గురి రమేష్ , కొక్కురి వెంకటాద్రి, బట్ట శ్రీనివాస్ మంచర్ల ప్రశాంత్, బంద ప్రసాద్, సుమారుగా 35 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్రవరం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంచర్ల పురుషోత్తం, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట చిరంజీవి, బట్ట వెంకటేశ్వర్లు, పనగంటి శ్రీహరి నారాయణ దాసు, మాచర్ల సమ్మయ్య, మాటూరు వెంకటేశ్వర్లు, ధర్మరాజుల నాగేశ్వర్రావు, మాంచెర్ల అబ్బరాజు, మాంచెర్ల సాంబం, గుమ్మేళ్ల సాంబశివరావు, పున్నం శ్రీనివాసరావు, పున్నం లక్ష్మణరావు, మంచర్ల రాములు, మాటూరి లక్ష్మణరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జమ్మికుంటలో ఘనంగా గణపయ్య నిమర్జన శోభాయాత్ర



**జమ్మికుంట, సెప్టెంబర్ 05 ( మన వార్త )**

జమ్మికుంట పట్టణ కేంద్రంలో గణపయ్య విగ్రహాల నిమర్జన కార్యక్రమాల్లో మహిళలు, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి కోలాటాల నడుమ గణపయ్య గంగమ్మ ఒడిలోకి చేరుకున్నారు. వినాయక చవితి నుండి తొమ్మిది రోజులపాటు పూజల అందుకున్న గణపయ్య. మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు, ఆధ్యాత్మికతో కూడిన భక్తి పాటలు భజనలతో ఘనంగా పూజలందుకున్న గణపయ్యలు నాయిని చెరువు వద్ద అధికారుల ప్రత్యేక ఏర్పాట్ల నడుమ గంగమ్మ తల్లి ఒడిలోకి చేరుకున్నారు. పోలీసులు శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన కుడళ్ళు వద్ద గణపయ్య శోభాయాత్ర జరుగు ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగింది. గంగమ్మ ఒడికి బయలెల్లిన గణపయ్యలను చూడడానికి భక్తులు వేల సంఖ్య లలో హాజరై గణపయ్యలను దర్శించుకుంటూ వెళ్లి రావయ్యా గణపయ్య..బాయ్.. బాయ్ గణపయ్య..అంటూ గణపయ్యకు వీడ్కోలు పలికి వచ్చే సంవత్సరానికి మరల తిరిగి రావయ్యా అంటూ వేడుకున్నారు.





# వినియోగదార్లకు జీఎస్‌టీ ప్రయోజనాలు...



జీఎస్‌టీ రేట్ల మార్పు వల్ల కలిగే పూర్తి ప్రయోజనాలను వినియోగదార్లకు కచ్చితంగా బదలాయించాలని పరిశ్రమకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి మంత్రి పీయూశ్ గోయల్ సూచించారు. స్వాతంత్ర్యం వచ్చాక.. అతిపెద్ద సంస్కరణ ఇదేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్‌టీ సంస్కరణల వల్ల దాదాపు అన్ని రంగాల్లోనూ గిరాకీ పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. గురువారమిక్కడ జరిగిన మెడ్‌టెక్ ఎక్స్‌పో, ఐఫెక్స్ 2025, భారత్ న్యూట్రావర్స్ ఎక్స్‌పో 2025లో ఆయన మాట్లాడారు. ‘వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047 కల్లా ప్రస్తుత 4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ నుంచి 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరుతుంది. జీఎస్‌టీ సంస్కరణలతో రైతు నుంచి ఎమ్ఎస్ఎమ్ఈల వరకు పలు రంగాలపై ప్రభావం కనిపిస్తుంది. దేశంలోని ప్రతీ వినియోగదారుకు లబ్ది చేకూరుతుంది. 140 కోట్ల మంది పౌరులకు నాణ్యమైన జీవితాన్ని ఈ దీపావళి కానుక ఇస్తుంద’న్నారు. మేం బదిలీ చేస్తాం: దాదాపు ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీలన్నీ వినియోగదార్లకు ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని చెప్పాయి. మదర్‌డెయిరీ కూడా తమ అన్ని ఉత్పత్తులపై జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేస్తామని తెలిపింది. తోలు ఉత్పత్తులపై పన్ను రేటును 12% నుంచి 5 శాతానికి తగ్గించిన నేపథ్యంలో, రూ.1,000లోపు ఉత్పత్తులపై ఈ ప్రయోజనాన్ని గడువుకన్నా ముందే వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు బాటా తెలిపింది. 22 దాకా కొనుగోళ్లు ఆపాలా?: సబ్బుల నుంచి చిన్న కార్ల వరకు సుంకాలు తగ్గిన నేపథ్యంలో.. కారు కానీ టీవీ కానీ కొనాలంటే ఈ నెల 22 వరకూ ఆగాలా? అన్న అనుమానం రావొచ్చు. దీనిపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. ‘చట్టప్రకారం.. 22 నుంచే ఇన్‌వాయిస్‌లలో సవరించిన జీఎస్‌టీ రేటు కనిపిస్తుంది. ఆ తేదీ తర్వాత పంపిణీదార్ల వద్ద ఏదైనా పెండింగ్‌లో ఉన్నా కూడా రిటైలర్లు మాత్రం పాత రేటును ఛార్జీ చేయలేరు. అయితే వినియోగదార్లు, తగ్గిన రేట్లను పరిశీలించుకుంటే మంచిద’ని చెబుతున్నారు. 21 వరకూ ప్రస్తుత రేట్లు ఉంటాయి కాబట్టి.. దాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

# సకల శుభకరుడు.. అనంత పద్మనాభుడు



యుగాలుగా ఈ భువిపై ఆరాధనలు అందుకుంటున్న దైవం అనంత పద్మనాభుడు. ఆయన ధర్మార్థ కామ మోక్షాలను అనుగ్రహించే దేవుడు. స్థితికారుడు. వేదోద్ధారకుడు. భక్తితో కొలిచి నంతనే అనంత రూపంలో సాక్షాత్కరించే వాడు. భాద్రపద శుక్ల చతుర్దశిని 'అనంత పద్మనాభ చతుర్దశి' అంటారు. ఆ రోజున చేసే అనంత పద్మనాభ వ్రతం సకల శుభకరమని పెద్దలు చెబుతారు. 'అనంత' అనే పదం ఎంతో విశిష్ఠమైనదనీ, విశ్వ వ్యాప్తమైన శక్తికి అది సంకేతమనీ శ్రీ శంకరాచార్యులు తన భాష్యంలో విశ్లేషించారు. శక్తినీ, భక్తినీ అనుసంధానం చేసి, భక్తుడికి ప్రసన్నం అయ్యే రూపమే అనంతుడు. 'అనంత' శబ్దానికి ఆది శేషుడు అనే అర్థం కూడా ఉంది. శ్రీహరికి ఉన్న అనేక నామాల్లో అనంత ఒకటి. రోజూ పూజా సమయంలో చెప్పుకొనే సంకల్పంలో 'అనంత' శబ్దం ఉచ్ఛరించి నంత మాత్రాన శ్రీహరితో పాటు ఆయన నిత్యానుపాలిని అయిన మహాలక్ష్మి, ఆదిశేషుల అనుగ్రహం లభిస్తుందనీ, కొలిచిన వారికి అనంత ఫలాలు ప్రాప్తిస్తాయనీ నమ్మిక. భాద్రపద శుక్ల చతుర్దశి అనంతుని పూజకు ఉద్దిష్టమైనది కనుకనే దీనికి అనంత పద్మనాభ చతుర్దశి అనే పేరు ఏర్పడింది. అనంతుడు అనేది త్రి మూర్తులలో ఒకడైన విష్ణువు పేర్లలో ఒకటి. భాద్రపద శుక్ల చతుర్దశి నాడు జరుపుకొనే వ్రతం అనంత చతుర్దశి వ్రతం లేదా అనంత పద్మనాభ వ్రతం. ఇది హిందూ సంప్రదాయంలో ఉన్న కామ్య వ్రతాలలో ప్రధానమైనదని వ్రత గ్రంథాలు పేర్కొంటున్నాయి. కష్టాలలో మునిగి ఉన్నప్పుడు బయట పడటానికి ఓ ఉత్తమ సాధనంగా ఈ వ్రతాన్ని భావించటం తరతరాలుగా వస్తోంది. ఎంతో పూర్వ కాలం నుంచి ఈ వ్రత ప్రస్తావన భారతావనిలో ఉండడం విశేషం. పాండవులు వనవాసం సమయంలో కష్టాలను అనుభవిస్తున్న ధర్మరాజు శ్రీకృష్ణుడిని, వాటి నుంచి గట్టెక్కేందుకు ఏదైనా వ్రతం ఉంటే చెప్పమన్నాడు. అప్పుడు కృష్ణుడు అనంత పద్మనాభ వ్రతాన్ని భాద్రపద శుక్ల చతుర్దశి నాడు చేయమని చెప్పాడట. అనంతుడన్నా, అనంత పద్మనాభస్వామి అన్నా సాక్షాత్తూ కాలమే అన్నాడు. యుగ, సంవత్సర, మాస తదితర కాలం అంతా తన స్వరూప మన్నాడు. అనంత పద్మ నాభుడంటే కాల స్వరూపుడైన వైకుంఠవాసుడి అవతారమే శ్రీకృష్ణుడు. పాల కడలిలో శేషశయ్య మీద పవళించి ఉండి బొడ్డు పద్మంలో బ్రహ్మ దేవుడు కూర్చొని లక్ష్మీదేవి పాదాలొత్తుతున్న ఆ దివ్య స్వరూపమే అనంత పద్మనాభుడు. ఈ వ్రత మహిమతో కృతయుగంలో సుశీల–కౌండిన్య దంపతుల సకల సంపదలు, సుఖ సంతోషాలతో జీవించినట్లు పురాణాలు చెబుతున్నాయి. స్మృతి దర్పణము ఈనాటి వ్రతాలలో అనంత చతుర్దశీ వ్రతానికి ప్రాముఖ్యాన్ని ఇస్తుంది. చతుర్వర్గ చింతామణిలో ఈనాడు పాలీ చతుర్లధీ వ్రతము, కదలీ వ్రతము చేయాలని కలదు. ఉత్కళ దేశంలో దీనిని అహెూర చతుర్దశి అంటారని ఆమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నది. త్రయోదశితో కూడిన చతుర్దశి పనికిరాదు. పూర్ణిమతో కూడిన చతుర్దశి ఈ వ్రతానికి ముఖ్యము. అనంత వ్రత విషయమై భవిష్యోత్తర పురాణముల లోనూ, తిథి విషయమై హేమాద్రిలోనూ కలదు. భారతీయులు ఆచరించు కామ్య వ్రతాల్లో ఇది ఒకటి. ఈ వ్రతాచరణకు ఉదయ వ్యాపిని అయిన చతుర్దశి ముఖ్యము.



పూర్ణిమ ఘడియలు ఏ కొంచెం ఉన్నా ఈ వ్రతానికి శ్రేష్టమై ఉంటుంది. అనంతుని వ్రతానికి ముఖ్యమైన అంగాలు మూడు అవి వరుసగా... యమునా జల పూజనము, అనంతుని పూజ, ప్రతిసర పూజ. ఈనాడు యమునా నదికి ప్రత్యేక పూజ అందడానికి కారణంగా క్రింది కథ చెబుతారు. యమునా నదీ తీరాన ముత్రా అనే ఊరు. ఆ ఊరులో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన వద్ద బహుళ అనే మిక్కిలి సాధువైన ఒక ఆవు ఉండేది.అది ఒకానొక భాద్రపద శుక్ల చతుర్దశిని యమునా నదీ తీరాన పచ్చిక బయలులో మేస్తూ ఉండగా, హఠాత్తుగా అక్కడికి ఒక పెద్దపులి వచ్చి, ఆవును అమాంతం మింగి వేయడానికి సిద్దపడింది. ఆవు పెద్దపులితో ప్రార్థనా పూర్వకంగా 'నాకు ఇంటి వద్ద ఒక చిన్న దూడ ఉంది. ఒకసారి పోయి ఆ లేగను చూచి నేను పెద్దపులికి ఆహార మవుతున్న విషయం తెలియచేసి కొన్ని బుద్దులు చెప్పి తిరిగి వస్తాను. ఇందుకు అనుమతించ వలసిందని వేడుకొంది. పెద్దపులి అందుకు సమ్మతించింది. ఆవు ఇంటికి వెళ్లి లేగకు పాలు కుడిపి, బుద్దులు చెప్పి పెద్దపులికి ఆహారం అయ్యే ఉద్దేశంతో తిరిగి వచ్చింది. ఈలోగా హఠాత్తుగా ఏదో ప్రమాదం జరిగి పెద్దపులి చని పోయింది. పెద్దపులి శవం అక్కడ పడి వుంది. దానిని వదలి పోయిన ఆత్మ పూర్వ జన్మలలో పరిపక్వం కావడం వల్ల బాగా జ్ఞానవంతం అయింది. అది తిరిగి వచ్చిన గోవుతో... నీవు తిరిగి నీ లేగ వద్దకు వెళ్లిపో. ఈనాడు భాద్రపద శుక్ల చతుర్దశి. ఈనాడు పూజమిచ్చిన వారికి, పుణ్యాత్ములకు గోసంపద బాగా వృద్ధి పొందుతుంది. ఆ పుణ్యాత్ముల గోవులకు ఎప్పుడు క్రూర మృగముల పీడ ఉండదు. దీనికి యమునా నది సాక్షిగా ఉండ గలదు. భాద్రపద శుక్ల చతుర్దశి నాడు సంఘటితమైన వర ప్రదానానికి సాక్ష్యం కావడం వల్ల యమునా నది తోయాలకు ఈనాడు ప్రత్యేక పూజనం ఏర్పాటైంది. ఈ పూజకు సంబంధించిన మంత్రాలలో 'విష్ణురూపి, సర్వకామ ప్రదాయిని, సర్వపాప ప్రణాశిని" మున్నగు విశేషణాలు యమునకు వాడబడ్డాయి. తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, భవనాశని, గంగ, గోదావరి మున్నగు నదులు పేర్కొన బడ్డాయి. అనంత పద్మనాభ చతుర్దశి వ్రతమే కాని ఉత్సవం కాదు. హిందూదేశ మంతటా ఆచరణలో ఉంది. రాజపుటానాలో దీనిని సర్వే సర్వత్రా అందరూ ఆచరిస్తారు. వంగదేశంలో కూడా దీని ఆచరణ విస్తారమే. దక్షిణాదిని వైష్ణవులలో ఎక్కువ. ఆంధ్రదేశంలో బ్రాహ్మణ కుటంబాలలో కొన్నిటియందు దీనిని అతి దీక్షతో జరుపుతారు. యమునా తీరస్తులు కాని వారు తాము వాడుకునే నీటిని కలశం లోనికి గ్రహించి అందు యమునను ఆహ్వానిస్తారు. అనంతుడు అనగా ఆదిశేషువు, విష్ణువు, రుద్రుడు మున్నగు అర్థాలు కనిపిస్తున్నాయి. కాని ఇక్కడ పూజను అందేది విష్ణువుకు పాన్పు భూమిని మోసేవాడు అయిన ఆదిశేషువు. పద్మాల పిండితో ఏడు పడగలు గల పామును చిత్రించి, దర్భలతో పాము బొమ్మను వేసి, దీని మీద కలశమును పెడతారు. అనంతుని ముందు తోరము ఉంచి పూజించాలి. అది పదునాలుగు ముళ్లు గలదిగా, కుంకుమ యుక్తమై ఉండాలి. పూజారంభానికి ముందు ముందటి సంవత్సరపు పాత తోరం ధరించాలి. పూజచేసి దీనిని దక్షిణ కరానికి కట్టుకోవాలి. అపుడు పాతతోరాన్ని తీసి వేయాలి. అనంతుని పూజలో పధ్నాలుగు సంఖ్యకు ప్రాముఖ్యం ఉంది. విష్ణువుకి పాన్పు అయిన ఆ పాముకి ఏడు (పధ్నాలుగులో సగం) పడగలు. తోరం పధ్నాలుగు పోచలతో పోసింది. ఆ తోరానికి పధ్నాలుగు గ్రంధులు. ఈనాటి పధ్నాలుగు రకాల పత్రితో పూజ చేయడం, నైవేద్యానికి పధ్నాలుగు రకముల పండ్లు, పధ్నాలుగు రకాల పిండి వంటలు ఉంచడం ఆచారం. వాయన దానానికి పధ్నాలుగు అతి రసములు వాడడం ఆచారమై ఉంది. గోధుమ పిండితో ఇరవై యెనిమిది (రెండు పధ్నాలుగులు) అతి రసములు చేయాలని కలదు. పదునాలుగేసి ఏళ్లకు ఒకసారి వ్రతానికి ఉద్యాపనము చేయాలి. ఇక పూజకు ఉపయోగించ వలసిన పత్రిలో, పళ్లల్లో ముఖ్యమైనవి మొగలి, తులసి, తులసి దళాలు ఈనాడు ఒక సహస్రం పూజకు ఉపయోగిస్తారు. ఈ అనంత వ్రతానికి బంధు మిత్రుల్ని రాత్రి భోజనానికి ఆహ్వానిస్తారు. అనంతునితో బాటు అనంత తోరాలని కూడా పూజిస్తారు. ఆ తోరం బంగారు జలతారు తోను ఎర్రపట్టు తోను చేస్తారు. తోర గ్రంథిని పూజించిన తరువాత దానిని ముంజేతికి కట్టు కుంటారు. ఈ తోరాన్ని కొందరు ఏడాదీ ఉంచు కుంటారు. మళ్లీ సంవత్సరపు అనంత చతుర్దశి నాడు తిరిగీ కొత్తది కట్టు కుంటారు. దానిని తగల బెట్టడం కాని, అపవిత్ర స్థలాల్లో వుంచడం కాని కూడని పని." అనంత పద్మనాభునికి దక్షిణ భారత దేశంలో పలు ప్రాచీన ఆలయాలు ఉన్నాయి కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం, కర్ణాటక రాష్ట్రంలోని శ్రీరంగపట్నం, శివసముద్రం, తమిళనాడులోని శ్రీరంగం ప్రసిద్ధమైనవి. శ్రీరంగం నుంచే శ్రీ రామానుజా చార్యులు అతి రహస్యమైన అష్టాక్షరీ మంత్రాన్ని బహిర్గతం చేశారు. ఆ మంత్రం ద్వారా భగవంతుణ్ణి భక్తుల దగ్గరకు చేర్చారు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లా పెన్నా నదీతీరం, విజయ నగరం జిల్లా పద్మనాభంలో కూడా అనంత పద్మనాభుని ఆలయాలు ఉన్నాయి. తిరువనంతపురం ఆలయం కృతయుగం నాటిదని స్థలపురాణం పేర్కొంటోంది. ఆ ఆలయంలో చేసే నాగ దోష నివారణ పూజ, నాగబలి, ఆశ్లేష పూజలు విశేష ఫలితాలను అందిస్తాయని ధార్మికుల విశ్వాసం.

# హోం వర్క్‌కు

## ఏఐ ఉపయోగించడం మంచిదేనా?




నేటి డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ప్రతి రంగంలో విప్లవం సృష్టిస్తోంది. పాఠశాలలు, కళాశాలలు కూడా దీనికి మినహాయింపు కావు. గణితం సమస్యల పరిష్కారం నుండి వ్యాస రచన వరకు, అనువాదం నుండి ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ డిజైన్ వరకు ఏఐ విద్యార్థుల రోజువారీ విద్యా కార్యకలాపాల్లో భాగమవుతుంది. ఈ క్రమంలోనే ఒక పెద్ద ప్రశ్న ముందుకు వస్తోంది 'విద్యార్థులు హోం వర్క్ చేయడానికి ఏఐ వాడటం మంచిదేనా?' ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేముందు. దీని వెనుక అనేక కోణాలు ఉన్నాయి అవి విద్యా ప్రయోజనాలు, నైతిక అంశాలు, భవిష్యత్‌లో నైపుణ్యాలపై ప్రభావం, టెక్నాలజీ పట్ల ఆధారపడే మానసికత. హోం వర్క్ చేయడానికి సమయాన్ని ఆదా చేయడం కోసం ఉపయోగించుకోవచ్చు. సాధారణంగా విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి హోం వర్క్ చేయడానికి చాలా సమయం కేటాయించాల్సి ఉంటుంది. దీనికి ఏఐ సహాయం తీసుకుంటే, క్లిష్టమైన ప్రశ్నలకు సైతం త్వరగా సమాధానాలు లభిస్తాయి. ఉదాహరణకు, గణిత సమస్యల కోసం Photomath, భాషా అనువాదం కోసం Google Translate, వ్యాసరచన కోసం %జప్ట్షఙ్ఞ్‌రా% వంటివి సమయాన్ని బాగా ఆదా చేస్తాయి. ఇది ముఖ్యంగా సులభంగా అర్థం చేసుకోవడంలో ఉపయోగపడుతుంది. ఉదాహరణకు క్లాస్‌లో ప్రతీ విద్యార్థి నేర్చుకునే విధానం వేరువేరుగా ఉంటుంది. కొంతమంది విద్యార్థులు క్లాస్‌లో బోధించిన పాఠాన్ని ఒకసారిగా అర్థం చేసుకోలేరు. అదే క్లాస్‌కు ఏఐ టూల్ యూజ్ చేస్తే అది స్టెప్ బై స్టెప్ వివరణ ఇస్తే, వారిలో కాన్సెప్ట్‌పై అవగాహన పెరుగుతుంది. అలాగే ఏఐ ద్వారా ఆలోచనలను సేకరించడం, కొత్త పద్ధతులను తెలుసుకోవడం, వివిధ రకాలుగా సమాధానం ఇవ్వడం విద్యార్థుల సృజనాత్మకతను పెంచుతుంది. హోం వర్క్ చేయడానికి ఏఐపై ఆధారపడితే ఇది అలవాటుగా మారుతూ ఎప్పుడూ ఏఐ సహాయం లేకుండా హోం వర్క్ చేయలేరు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోవచ్చు. ఇది వారి మానసిక బలహీనతకు దారి తీస్తుంది. అలాగే ఇది విద్యార్థి నిజాయితీని దెబ్బతీస్తుంది. ఇది భవిష్యత్‌లో నకలు చేసే అలవాటు పెరగడానికి కారణమవుతుంది. ఇక అతిగా దీనిపై ఆధారపడితే స్వయంగా




నేర్చుకునే అవకాశం కోల్పోతారు. సాధారణంగా హోం వర్క్ ఉద్దేశం క్లాస్‌లో నేర్చుకున్న పాఠాన్ని తిరిగి గుర్తు చేసుకోవడం. కానీ అలా గుర్తుచేసుకోకుండా ఏఐనే అన్ని సమాధానాలు ఇస్తే, ఆత్మపఠనం తగ్గిపోతుంది. ఇక ఏఐ సమాధానం ఎల్లప్పుడూ వందశాతం సరిగా ఉండదు. అది తప్పు సమాధానాలు ఇచ్చే అవకాశమూ ఉంది. దీనివల్ల విద్యార్థులు తప్పుడు జ్ఞానం పొందే ప్రమాదం ఉంటుంది. అలాగని ఏఐ వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం సరికాదు, అలాగే నియంత్రణ లేకుండా వాడనివ్వడం కూడా మంచిది కాదు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొన్ని మార్గదర్శకాలు పాటిస్తే, ఏఐ ఒక మంచి సహాయకుడిగా మారుతుంది. ఇది విద్యార్థుల ఆలోచనలకు మార్గదర్శనం చేయాలి కానీ వారి బదులు ఆలోచించకూడదు. ఏఐను పుస్తకాల మాదిరిగా ఉపయోగించాలి. అదనపు వివరణ, సమాచారం కోసం మాత్రమే వాడుకోవాలి. అలాగే హోం వర్క్ విషయంలోనూ కొంత భాగం మాత్రమే ఏఐ సహాయం తీసుకుని చేయాలి. మిగతా భాగం విద్యార్థి స్వయంగా చేయాలి. ఏఐ ఇచ్చిన సమాధానాలను క్రాస్–చెక్ చేయడం నేర్పాలి. అలా చేస్తే తప్పు సమాచారం వల్ల నష్టమవదు. ఏఐ ఇచ్చిన సమాధానం కంటే, సమాధానానికి దారి తీసే విధానంపై దృష్టి పెట్టాలి. ఏఐ గురువు కాదు, సహాయకుడు మాత్రమే. ప్రతీరంగంలో ఏఐ వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో మన విద్యా విధానం కూడా కొన్ని మార్పులు స్వీకరించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏఐ ఎలా పనిచేస్తుందో, దాని పరిమితులు ఏంటో బోధించా లి. కేవలం జ్ఞాపకం ఆధారిత ప్రశ్నల బదులు, విశ్లేషణ, విమర్శనాత్మక ఆలోచన అవసరమయ్యే ప్రశ్నలు ఇవ్వాలి. విద్యార్థులు నిజంగా అర్థం చేసుకున్నారో లేదో తెలుసుకోవడానికి మౌఖిక పరీక్షలు, ప్రాక్టికల్ ప్రాజెక్టులు ఉండాలి. ఏఐను నియంత్రణలో, సరైన ఉద్దేశంతో వాడితేనే అది సమయాన్ని ఆదా చేయగలదు, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచగలదు. అందువల్ల, ఏఐ వాడకం విషయంలో 'సరియైన మోతాదు – సరియైన విధానం' అనే సూత్రం పాటించాలి. ఇదే ఈ కాలంలో ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు గుర్తుంచుకోవలసిన విషయం.

# అరటి పండ్లు ఈ టైంలో తిన్నారంటే..




అరటిపండు చాలా మందికి ఇష్టమైన పండు. ఈ పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా మలబద్ధకం సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా అరటిపండు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటిపండ్లు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో పొటాషియం, విటమిన్ బి6, ఫైబర్, మెగ్నీషియం అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అరటిపండ్లను ఎక్కువగా తినడం డయాబెటిక్ రోగులకు అంత మంచిది కాదు. కానీ దాని ప్రభావం మీరు అరటిపండ్లు ఎప్పుడు, ఏ టైంలో తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎలాగంటే..? ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కి ముందు లేదా బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా అరటిపండు తినడం వల్ల ఉదయం ఆకలిని నియంత్రించవచ్చు. అరటిపండులో దాదాపు 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అరటిపండ్లలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ కడుపు అధిక సమయం పాటు నిండి ఉండేలా చేస్తుంది. అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ B6 కూడా అధికంగా ఉంటాయి. ఇవి శక్తి, జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వ్యాయామం చేసే ముందు త్వరగా శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. వీరికి అరటిపండ్లు సరైనవి. వాటిలోని కార్బోహైడ్రేట్లు కేవలం 15-30 నిమిషాల్లో జీర్ణమవుతాయి. త్వరగా శక్తిని పెంచుతాయి. అందుకే జిమ్‌కు వెళ్లేవారికి అరటిపండ్లు ఇష్టమైన పండు. వాటిలోని కార్బోహైడ్రేట్లు, పొటాషియం కండరాల పనితీరుకు సహాయపడతాయి. భోజనంతో పాటు అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోషిస్తుంది. పచ్చి అరటిపండ్లలోని రెసిస్టెంట్ స్టార్చ్ ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. కానీ అరటిపండ్లు మాత్రమే తింటే, రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరుగుతాయి. ముఖ్యంగా సున్నితంగా ఆరోగ్యం ఉన్నవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. కాబట్టి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో (పెరుగు లేదా గింజలు వంటివి) అరటిపండ్లు తినడం వల్ల శక్తి నెమ్మదిగా విడుదల అవుతుంది. నిద్ర పట్టడం లేదా? అరటిపండు దీనికి సమాధానం కావచ్చు. దీనిలోని మెగ్నీషియం, పొటాషియం కండరాలను సడలిస్తాయి. విటమిన్ B6 మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది నిద్రను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఖాళీ కడుపుతో బాగా పండిన అరటిపండు తినడం వల్ల అకస్మాత్తుగా శక్తి పెరుగుతుంది. ఆ తరువాత వేగంగా తగ్గుతుంది. దీనివల్ల శరీరం బలహీనంగా అనిపించవచ్చు. కొంతమందికి జీర్ణ సమస్యలు కూడా ఉండవచ్చు. కాబట్టి ఖాళీ కడుపుతో అరటిపండు తినడం కంటే దానితో పాటు కొంత ప్రోటీన్ తీసుకోవడం మంచిది. అరటిపండు నిస్సందేహంగా ఆరోగ్యకరమైన రోజువారీ చిరుతిండి. కానీ ఏ సమయంలో తీసుకుంటారు అనేది కూడా చాలా ముఖ్యం.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?



డిప్రెషన్ అనేది ఒక తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్య. ఇందులో ఒక వ్యక్తి నిరంతరం నిరాశ, విచారం ప్రతికూల ఆలోచనలతో బాధపడతాడు. ఈ పరిస్థితి వ్యక్తి యొక్క ఆలోచనా విధానం, పని చేసే సామర్థ్యం, జీవితాన్ని ఆస్వాదించే ఆసక్తిని ప్రభావితం చేస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, మెదడులోని రసాయన మార్పులు, ఒత్తిడి, దీర్ఘకాలిక అనారోగ్యాలు, లేదా ఏదైనా పెద్ద నష్టం డిప్రెషన్‌కు ప్రధాన కారణాలు. ఆధునిక జీవనశైలి, పని ఒత్తిడి, సోషల్ మీడియాకు ఎక్కువగా అలవాటుపడటం కూడా దీనికి దారితీయవచ్చు. జన్యుపరమైన కారణాలు అంటే కుటుంబంలో ఎవరికైనా డిప్రెషన్ ఉంటే, ఆ ప్రమాదం మరింత పెరుగుతుంది. డిప్రెషన్‌లో అనేక రకాలు ఉన్నాయి. ముఖ్యమైన వాటిలో మేజర్ డిప్రెసివ్ డిజార్డర్, ఇందులో వ్యక్తి దీర్ఘకాలం పాటు తీవ్రమైన నిరాశను అనుభవిస్తాడు. నిరంతర డిప్రెసివ్ డిజార్డర్లో లక్షణాలు తేలికపాటివిగా ఉన్నా, చాలా కాలం పాటు ఉంటాయి. ప్రసవం తర్వాత మహిళల్లో వచ్చే ప్రసవానంతర డిప్రెషన్, వాతావరణం మారినప్పుడు వచ్చే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ కూడా ఉన్నాయి. మహిళలు, టీనేజర్లు, వృద్ధులకు డిప్రెషన్ వచ్చే ప్రమాదం ఎక్కువ. అలాగే మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు. మద్యపానం లేదా మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి కూడా డిప్రెషన్ వచ్చే అవకాశం ఉంటుంది. డిప్రెషన్ సాధారణంగా చిన్న లక్షణాలతో మొదలవుతుంది. వ్యక్తి నిరంతరం విచారంగా లేదా ఏకాంతంగా ఉండటం, నిద్ర సమస్యలు, చిరాకు, అలసట, ఏ పనిపైనా ఆసక్తి లేకపోవడం దీని ప్రారంభ సంకేతాలు. తినే అలవాట్లలో కూడా మార్పు వస్తుంది. కొందరు ఎక్కువగా తినడం మొదలుపెడితే, మరికొందరు ఆకలి లేదని అంటుంటారు. ఆత్మవిశ్వాసం తగ్గడం, ప్రతికూల ఆలోచనలు, తమను తాము పనికిరానివారిగా భావించడం కూడా దీని లక్షణాలే. ఈ లక్షణాలు చాలా కాలం పాటు కొనసాగి, వ్యక్తి యొక్క పని, సంబంధాలు, రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుంది. తీవ్రమైన డిప్రెషన్‌లో, ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. సకాలంలో వైద్య సలహా, కుటుంబ మద్దతు, కౌన్సెలింగ్‌తో దీనిని నియంత్రించవచ్చు.

# కాఫీతో ఈ స్నాక్స్ తినే అలవాటు ఉందా?



కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. కాఫీ తాగే ముందు లేదా ఆ తర్వాత కొన్ని రకాల ఆహారాలు తినకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే కాఫీలోని పదార్థాలు ఆహారాలలోని పోషకాలను గ్రహించకుండా నిరోధిస్తాయి. మీరు కాఫీ ప్రియులైతే కొన్ని రకాల ఆహారాలను కాఫీతో కలిపి తినడం వెంటనే మానుకోవాలి. కాఫీతో ద్రాక్షపండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కలపవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవుతుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. అయితే బ్లాక్ కాఫీ తాగవచ్చు. కానీ పాలతో కాఫీ తాగకూడదు. పోషకాహార నిపుణులు చెప్పేది ఇదే.. ఎందుకంటే పాలతో కాఫీ తాగడం వల్ల పాలలో కాల్షియం శోషణకు ఆటంకం కలుగుతుంది. స్నాక్స్, జంక్ ఫుడ్ లేదా వేయించిన ఆహారాలు తిన్న తర్వాత కాఫీ తాగడం మానుకోవాలి. ఇది రక్తప్రవాహంలో అసాధారణంగా కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది. ధాన్యాలు తిన్న తర్వాత కాఫీ తాగడం ఎప్పుడూ మంచిది కాదు. ఇది ధాన్యాలలోని విటమిన్లు, ఖనిజాలను సరిగ్గా గ్రహించకుండా నిరోధిస్తుంది.

# గర్భిణీలు మునగ పువ్వు తినడం వల్ల పొందే అద్భుత ప్రయోజనాలు..!



గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలని పెద్దలు, వైద్యులు తరచూ చెబుతూనే ఉంటారు. గర్భధారణ సమయంలో ఆ స్త్రీ ఎక్కువగా తినాలని కోరుకుంటుంది. వాటిలో కొన్ని అనారోగ్యకరమైనవి వైద్యులు నిషేధించారు. ఈ సమయంలో కొంత మంది మునగకాయను తీసుకుంటారు. ఎందుకంటే ఇందులో చాలా మంచి మొత్తంలో ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయని నమ్ముతారు. చాలా మంది మునగకాయను కూరగా లేదా సూప్, సాంబార్ మొదలైన వాటి రూపంలో తీసుకుంటారు. కానీ గర్భిణీ స్త్రీకి మునగకాయ పువ్వులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో మీకు తెలుసా? పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది: మునగ పువ్వులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, సి వంటి ముఖ్యమైన పోషకాలు మంచి పరిమాణంలో లభిస్తాయి. ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ చాలా ముఖ్యమైనవి. హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది: మునగ పువ్వులలో మంచి మొత్తంలో ఇనుము ఉంటుంది. ఇది గర్భధారణ సమయంలో రక్తహీనతను నివారించడానికి, హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది: మునగ పువ్వులో కాల్షియం, భాస్వరం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి చాలా సహాయపడతాయి. ఇది గర్భధారణ సమయంలో చాలా ముఖ్యమైనది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. కాబట్టి, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు ఖచ్చితంగా మునగ పువ్వులను తినాలని నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: మునగ పువ్వులో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి, ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

# హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# మరపురాని ప్రయాణం ముగిసింది



బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే, కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్‌లో రాబోతున్న మూవీ 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ'. సమీర్ విద్వాన్స్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ధర్మా ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అదార్ పూనవల్లా, షరీన్, భూమిక తివారీ, అపూర్వ మెహతా, నిర్మిస్తున్నారు. ఇందులో నీనా గుప్తా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న థియేటర్స్‌లోకి రాబోతుంది.ఇదిలా ఉంటే.. తాజాగా, అనన్య పాండే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' షూటింగ్ పూర్తి అయినట్లు వెల్లడించింది. మరపురాని, సరదాగా నిండిన, సూపర్–ఫాస్ట్ రోలర్–కోస్టర్ రైడ్ 57 రోజుల ప్రయాణం ముగిసింది. మా టీమ్ లేకుండా ఈ ప్రయాణం సాధ్యం అయ్యేది కాదు. నాకు ఇష్టమైన షరీన్ మంత్రి, అరోరా కిషోర్ ఎనర్జీలు ముఖ్యమైనవి. అందుకే కరణ్ జోహర్, అపూర్వ మెహతా, అదార్ పూర్ణావాలా ఈ ప్రాజెక్ట్‌ను మరింత ప్రత్యేకంగా చేశారు. అద్భుతమైన కోస్టార్‌గా ఉన్నందుకు నా ప్రియమైన కార్తీక్ ఆర్యన్‌కు ధన్యవాదాలు. టిఎంఎంటిలో మీరు చేసిన పాత్రను మరెవరూ చేయలేరు. మీతో కలిసి పనిచేయడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. పెద్ద తెరపై వారి మాయాజాలాన్ని చూడటానికి వేచి ఉండండి. కరణ్ శర్మకి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా విడుదలైన తర్వాత అతను అందరి కంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటాడని నేను అనుకుంటున్నాను. మన ప్రపంచాన్ని అవిశ్రాంతంగా సజీవంగా తీసుకువచ్చి, రాత్రి పగలు అని తేడా లేకుండా పని చేసి ప్రతి ఒక్కరికీ థాంక్స్. మీరందరూ నవ్వడానికి, ప్రేమలో పడటానికి సిద్దంగా ఉండండి. నేను వేచి ఉండలేను. థియేటర్లలో కలుద్దాం" అని రాసుకొచ్చింది. అలాగే సెట్ ఎంజాయ్ చేస్తున్న వీడియోను షేర్ చేసింది.

# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా



ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు.ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.

# లెజెండరీ ఆలోచన వాడుకున్నారు కానీ



ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్ అన్నట్టుంది సుందరకాండ పరిస్థితి. రెండో వారంలోకి అడుగు పెట్టకముందే ఫైనల్ రన్ కు వచ్చేయడం ఎవరూ ఊహించలేదు. ఎందుకంటే ముందు రోజు వేసిన ప్రీమియర్ నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. పాయింట్ టిపికల్ గా ఉన్నా దర్శకుడు బాగానే ఎంటర్ టైన్ చేశాడని రివ్యూయర్లు స్పందించారు. కానీ అది కలెక్షన్లలో కనిపించలేదు. ప్రేక్షకుల అనాసక్తి స్పష్టంగా బయట పడింది. సక్సెస్ మీట్లు చేసినా లాభం లేకపోయింది. విజయ యాత్రను ప్రకటించారు కానీ వాటి తాలూకు ఫోటోలు వీడియోలు బయట పెద్దగా కనిపించలేదు. దీంతో ప్రమోషన్లు ఆపేశారు. నిజానికి సుందరకాండలో తీసుకున్న పాయింట్ టాలీవుడ్ కు కొత్తది కానీ ఈ తరహా ట్రీట్ మెంట్ తో 35 సంవత్సరాల క్రితం ఒక సినిమా తీశారు. అదేంటో చూద్దాం. 1991. సుప్రసిద్ధ దర్శక నిర్మాత యష్ చోప్రా చాందిని లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత లమ్హే చేశారు. విపరీతమైన అంచనాల మధ్య డిజాస్టర్ అయ్యింది. కారణం కథే. అనిల్ కపూర్, శ్రీదేవి ప్రేమించుకుంటారు. కానీ శ్రీదేవి వేరే అతన్ని పెళ్లి చేసుకుని బిడ్డను కన్నాక భర్తతో సహా ప్రమాదంలో చనిపోతుంది. బ్రతికి బయట పడ్డ కూతురు పెద్దయ్యాక మరో శ్రీదేవి అవుతుంది. వయసులో చాలా వ్యత్యాసమున్న అనిల్ కపూర్ నే ఇష్టపడి అతని జీవితంలో అడుగుపెట్టాక స్టోరీ సుఖాంతమవుతుంది. దీన్ని ఆడియన్స్ జీర్ణించుకోలేకపోయారు. తండ్రి సమానుడైన హీరోని చనిపోయిన హీరోయిన్ కూతురు లవ్ చేయడం అంగీకరించలేదు. దీంతో ఫలితం సూపర్ ఫ్లాప్. సుందరకాండలో దీన్ని రివర్స్ చేశారు. కాలేజీలో సీనియర్ శ్రీదేవి విజయ్ కుమార్ ని ప్రేమించిన నారా రోహిత్ ఆమెను మిస్సవుతాడు.

# మహిళల వన్డే ప్రపంచకప్ జట్టులో మార్పులు





మహిళల వన్డే ప్రపంచకప్ 2025కి ముందు టీమిండియా జట్టులో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 30 నుంచి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగాల్సి ఉంది. అంతకంటే ముందే ఆస్ట్రేలియాతో టీమిండియా మహిళల జట్టు వన్డే సిరీస్ ఆడనుంది. అయితే ఆసీస్‌తో సిరీస్‌తో పాటు ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన జట్టులో బీసీసీఐ మార్పులు చేసింది. విశాఖపట్నంలో జరిగిన సన్నాహక శిబిరంలో వికెట్ కీపర్ బ్యాటర్ యాస్తికా భాటియా మోకాలికి గాయమైంది. దీంతో ఆమె ఆసీస్‌తో సిరీస్‌తో పాటు వన్డే ప్రపంచకప్‌కు సైతం దూరమైంది. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా గురువారం ప్రకటించింది. ప్రస్తుతం భాటియా.. బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో ఉందని వెల్లడించింది. ఆమె ప్లేసులో ఉమా ఛెత్రిని ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. సెప్టెంబర్ 30 నుంచి జరగనున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్.. హర్మన్ ప్రీత్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. ప్రపంచకప్ కంటే ముందే భారత్.. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్.. సెప్టెంబర్ 14, 17, 20 తేదీల్లో జరుగుతుంది. సెప్టెంబర్ 30 నుంచి వన్డే ప్రపంచకప్ కప్ ప్రారంభం కానుంది. నవంబర్ 2న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. ఈ టోర్నీలో పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం శ్రీలంక వేదికగా జరుగుతాయి. ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో కడపకు చెందిన నల్లపురెడ్డి శ్రీ చరణి.. హైదరాబాద్ ప్లేయర్ అరుంధతి రెడ్డి చోటు దక్కించుకున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com